క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక


నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలంలోని పానుగోడులో మంగళవారం నూతన గ్రామ కమిటీని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చల కూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబు, అధికార ప్రతినిధి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్రి శివ, ఉపాధ్యక్షులుగా కత్తి గురవయ్య, చిలక సందీప్, అప్పికట్ల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా నందిపాటి రమేష్, సహాయ కార్యదర్శులుగా మామిడి రాజు, రాంప్రశాంత్, కోశాధికారిగా నందిపాటి సైదులు, సోషల్ మీడియా చిటికెల రాహుల్, ఇరుగు అనిల్, గోపిలతో పాటు మరికొంత మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. పెద్దలు, మేధావులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాపుగల్లు గ్రామ పంచాయతీకి వీధిలైట్లు అందజేత


కార్యదర్శికి ఎల్‌ఈడీ లైట్లు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు అప్పారావు

కోదాడ : కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామపంచాయతీకి స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు రూ.లక్ష విలువ చేసే ఎల్‌ఈడీ వీధి లైట్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటనారాయణ, నాగేశ్వరరావు, కాసాని గోపి, సతీష్, సీతరాములు ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

హుజూర్‌నగర్ : కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై 9న చేపట్టిన జాతీయ కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పలువురు నాయకులు కోరారు. మంగళవారం మఠంపల్లిలో ఎంపీడీవో జగదీష్‌కుమార్‌కు ఆ మండల పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రసూమియా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సైదానాయక్, నాయకులు దేవదానం, గురువారెడ్డి, రహీం, ఆంజయ్య, సంతోషం, నాగలక్ష్మి, మహిమూద్, మట్టయ్య, కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి


ఇర్ల వరమ్మ(ఫైల్)

కోదాడ : కోదాడ మండల పరిధిలోని గుడిబండకు చెందిన శతాధిక వృద్ధురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇర్ల నర్సింహారెడ్డి నాయనమ్మ ఇర్ల వరమ్మ (104) మంగళవారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, మరణించేవరకూ ఆమె పనులు స్వయంగానే చేసుకునేదని స్థానికులు తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, చిన్నపురెడ్డి, పలు పార్టీల నాయకులు ఉన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, పంచామృతాభిషేకం నిర్వహించారు. స్వామి అమ్మవార్లను నూతనపట్టు వస్త్రాలతో వధూవరులుగా అందంగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం జరిపారు. అనంతరం నిత్యకల్యాణాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య విశేషంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నేరేడుచర్ల : పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కోమర్రాజు లక్ష్మయ్య తండ్రి రత్నం వర్ధంతి సందర్భంగా భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏటీపీ ఉమాదేవి, రజక సంఘం నాయకులు ఉన్నారు.

పేదలకు అల్పాహారం..

నేరేడుచర్ల : పట్టణంలోని పేదలకు రిటైర్డు ఉపాధ్యాయుడు చావా వీరభద్రారావు పుట్టిన రోజు సందర్భంగా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ జిల్లా చైర్మన్ బట్టు మధు, సత్యనారాయణరెడ్డి, యూసుఫ్, పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీను, వెంకట్‌రెడ్డి, విశ్వనాథం, కోటేశ్వర్‌రావు, ఆదిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్

- ట్రాక్టర్ల దుర్వినియోగం, వృథా ఖర్చు తగ్గించేందుకు ప్రభుత్వం అమలు


నడిగూడెంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్


నారాయణపురంలో జీపీఎస్ పరికరం అమర్చుతున్న సిబ్బంది

నడిగూడెం : గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ల దుర్వినియోగం, వృథా ఖర్చులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్ విధానాన్ని అమలు చేస్తోంది. దానిలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు జీపీఎస్ పరికరాలను అమర్చుతున్నారు. గ్రామాల్లో ప్రభుత్వం అందించిన ట్రాక్టర్లను పారిశుద్ధ్య కార్యక్రమాలు, నర్సరీలు, రోడ్ల వెంట ఉన్న మొక్కలకు నీరు పోయడానికి వాటర్ ట్యాంకర్‌ల నిర్వహణకు, డంపింగ్ యార్డు వద్దకు చెత్తాచెదారాన్ని తరలించేందుకు ఉపయోగించుకోవాలి. ఇందులో భాగంగా నడిగూడెం మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడిపిస్తున్నారు. నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, తెల్లబెల్లి, ఎఖలాస్‌ఖాన్‌పేట, రామాపురం గ్రామాల్లో ట్రాక్టర్లను నడుపుతున్నారు.

సొంత పనులకు వాడుకోకుండా..

కాగా, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పలువురు, పలు గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు తమ సొంత పనులకు గ్రామ పంచాయతీలకు చెందిన ట్రాక్టర్లను వినియోగించుకుంటున్నారు. దీనిని కట్టడి చేసేందుకు, ఇష్టారాజ్యంగా వాడుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం జీపీఎస్ అమర్చుతోంది. దీంతో ట్రాక్టర్ పని విధానంతో పాటు ఎక్కడ ఉన్న, ఎందుకు వెళ్తున్నది అనే సమాచారం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలుస్తుంది. నిర్వహణ కూడా సులభం అవుతుందని అధికారులు చెబుతున్నారు.

దుర్వినియోగం తగ్గుతుంది

నడిగూడెం మండలంలోని 15 గ్రామ పంచాయతీల ట్రాక్టర్లకు జీపీఎస్ పరికారాలు అమర్చాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ట్రాక్టర్లకు జీపీఎస్ సిస్టం ఏర్పాటు చేశాం. జీపీఎస్‌తో గ్రామాల్లో ట్రాక్టర్ల దుర్వినియోగం తగ్గుతుంది. ఈ విధానంతో గ్రామంలో ట్రాక్టర్ ఎక్కడున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తెలుస్తుంది.

– విజయకుమారి, ఎంపీఓ

ధ్యానంతో అపారమైన విశ్వశక్తి లభిస్తుంది


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న బ్రహ్మర్షి తటపర్తి వీర రాఘవరావు

హుజూర్‌నగర్ : ధ్యానంతో అపారమైన విశ్వశక్తి లభిస్తుందని బ్రహ్మర్షి తటపర్తి వీర రాఘవరావు అన్నారు మంగళవారం పట్టణంలోని సాయిబాబా కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధ్యానంలో కూర్చున్న సమయంలో అనేక విధాలైన ఆలోచనలు వస్తూ ఉంటాయని, వాటన్నింటినీ అధిగమించి శ్వాస మీదికే ధ్యాసను మరల్చుతూ ఉంటే క్రమక్రమంగా ఆలోచన రహిత స్థితి కలుగుతుందని తెలిపారు. ఈ స్థితిలో అపారమైన విశ్వశక్తి వస్తుందని ఆయన అన్నారు. దీనివల్ల నాడీ మండలం శుద్ధి జరిగి శరీరంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మనిషి నిత్యజీవితంలో ఆర్థిక, ఆరోగ్య, శారీరక, అనేక రకాల సమస్యలతో సతమతం అవుతున్నాడని వీటన్నిటికీ పరిష్కార మార్గం ధ్యానమే అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓరుగంటి నాగేశ్వరరావు, నిర్వాహకులు దాచేపల్లి పద్మ దయాకర్ రెడ్డి, వంకాయల పద్మావతి, వెంకటలక్ష్మి, లక్ష్మారెడ్డి, అరుణ, హనుమంతరావు, శోభశ్రీ, రాంబాబు, శ్వేత, సరిత మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంత ఏర్పాటుకు సబ్ మార్కెట్ యార్డ్ పరిశీలన


సబ్‌మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో పశువుల సంత ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు మంగళవారం హైదరాబాద్‌లోని మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్‌తో కలిసి మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. ప్రజల అభీష్టం మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడేలా సంత ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు సెక్రటరీ రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు

కోదాడ : కోదాడలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్, పిల్లల తల్లిదండ్రులు మంగళవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో తాము పుస్తకాలు, యూనిఫాం, హాస్టల్ వసతి కల్పించలేకపోతున్నామని పాఠశాల యజమాన్యాలు చెప్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిరుపేద ఎస్సీ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ సంబంధిత అధికారులతో మాట్లాడి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కుక్కల కృష్ణ, గంధం శ్రీను, కలకొండ సైదులు, కుడుముల రాంబాబు, కందుకూరి సురేష్, బ్రహ్మం, బాల సైదులు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని ధర్నా


తిలక్‌నగర్‌లో రోడ్డుపై ధర్నా చేస్తున్న స్థానికులు

హుజూర్‌నగర్ : నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని స్థానికులు కోల్లపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, అలవాల నరేష్, కోల్లపూడి శ్రీనాథ్, మామిడి వసంత్ కోరారు. ఈమేరకు మంగళవారం హుజూర్‌నగర్‌లోని తిలక్ నగర్‌లో స్థానికులతో కలిసి వారు బైపాస్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెల్ టవర్ నిర్మిస్తే దాని నుంచి వచ్చే రేడియేషన్‌తో స్థానికులు అనారోగ్యం బారిన పడతారని చెప్పారు. ఈ విషయమై జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చామని తెలిపారు. టవర్ నిర్మాణానికి రాత్రికి రాత్రి పనులు చేయిస్తున్న సెల్ టవర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలిసి అక్కడకు చేరుకున్న పోలీసులు వారి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఉపేందర్, జగన్, శ్రీకాంత్, వీరబాబు, వినోద్, శ్రీకాంత్, వెంకమ్మ, నరసమ్మ, మమత, కర్ణమ్మ, సుజాత, రాణి, శవలమ్మ, లింగమ్మ, మరియమ్మ, రిచ్చా, అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మార్పీఎస్ దిమ్మెలు ఏర్పాటు చేయాలి

మునగాల : గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటు చేసి నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి ఆవరణలో నూతన గ్రామ కమిటీ, జెండా దిమ్మెల నిర్మాణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు ప్రతి గ్రామంలో ఏర్పాట్లు చేయాలన్నారు. మండల ఇన్‌చార్జ్ వడ్డేపల్లి కోటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా బాబు మాదిగ, పాతకోట్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి మొలుగూరి నాగరాజు, మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు మేరిగ వెంకటేశ్వర్లు, వెంపటి వాసు, తాళ్లపాక వీరబాబు, వెంకటేశ్వర్లు, గుడిపాటి పెద కనకయ్య పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి


కోదాడ : కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ : యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని కొమర బండలో గల తేజ విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను, ఎదురయ్యే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైన డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలు తీసుకున్నా, విక్రయిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్‌ఐ నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

డ్రగ్స్ వినియోగంతో జీవితాలు నాశనం

హుజూర్‌నగర్ : డ్రగ్స్ వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలన– విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాలు విక్రయించేవారు తమ పరిసరాల్లో ఉన్నట్లయితే వారి సమాచారాన్ని 1908కు తెలియజేస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ గుంటుపల్లి శ్రీనివాస్, ఏఎస్‌ఐ బలరామిరెడ్డి, అధ్యాపకులు బ్రహ్మచారి, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, నరసింహరాజు, రమేష్, రమణారెడ్డి, నాగుల్ మీరా, రమేష్, శోభారాణి, ఉపేంద్ర, అరుణ్, జ్యోతి, మహేష్, రవి బాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీఐ చరమందరాజు

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెరువులో గల డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ కళాజాతా బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ చలికంటి నరేష్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాలను డ్రగ్స్, గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ జగన్, జబర్దస్త్ ఫేమ్ కర్తానందం, హెడ్‌కానిస్టేబుళ్లు లక్ష్మీనరసయ్య, అక్బర్, కానిస్టేబుల్ ప్రశాంత్, అవినాష్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ, ఈశ్వరచారి, గురులింగం తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగంతో జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకువడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కోల్పోవడంతో పాటు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. యువత గంజాయి, పాన్ మాసాల, గుట్కా, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ ఎం.శారద, సూపర్‌వైజర్ అంజయ్యగౌడ్, వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం


7వ వార్డులో వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ అశోక్‌రెడ్డి, తదితరులు

నేరేడుచర్ల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో తడి, పొడి చెత్త, ఎరువుల తయారీపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. నేరేడుచర్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోదాడ (అనంతగిరి): మద్యం మత్తులో నడుచుకుంటూ వెళ్తూ కిందపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. ఎస్‌ఐ ఎం. నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన చిన్నపొంగు పుల్లయ్య(48) ఈ నెల 21న రాత్రి మద్యం మత్తులో నడుచుకుంటూ వెళ్తుండగా కిందపడ్డాడు. అతడి తలకు గాయం కావడంతో కుటుంబ సభ్యులు కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తల్లి నారమ్మ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఎనిమిది మంది జూదరుల అరెస్టు

హుజూర్‌నగర్ : పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. మేళ్లచెరువు ఎస్‌ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెరువు మండలంలోని యతిరాజపురం తండా పరిధిలో గల మామిడి తోటలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. కొందరు పారిపోయినట్లు తెలిపారు. రూ.5200 నగదు స్వాధీనం చేసుకొని, జూదరులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు


నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు


కోదాడ : కాపుగల్లులో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడ : కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల పట్ల మంగళవారం కోదాడ మండలంలోని అల్వాలపురం, కాపుగల్లు రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, నంబూరి సూర్యం, ఏఓ పాలెం రజిని, తొండపు సతీష్, సుమన్‌రెడ్డి రైతులు ఉన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మునగాల : ఎకరానికి ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయం అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ అన్నారు. ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మునగాలలో మండల కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, రైతువేదిక వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, మండల శాఖ అధ్యక్షుడు నర్రా శ్రీపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, ఎండీ.రషీద్, కాసర్ల బోస్, కాసర్ల వెంకట్, కొమ్ము ఈదారావు, సాంపంగు గోపి, పసుపులేటి గోపి, శెట్టి గిరి, మండవ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతు భరోసా విడుదలపై హర్షం

చిలుకూరు : తెలంగాణ ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతుభరోసా నిధులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిండ్రాంతి హనుమంతరావుల మాట్లాడారు. పార్టీ జిల్లా, మండల నాయకులు ఎడవల్లి పుల్లారావు, రాయభారపు వెంకటేశ్వర్లు, కొల్లు నాగయ్య, అలస్కాని వెంకటయ్య, కొడారు బాబు, ఎస్‌కే. సాందుమియా, రమేష్, గన్నా ప్రసాద్, కొండా నరేష్, మంగయ్య, వెంకయ్య, నరేష్, శ్రీనివాస్, కృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

హుజూర్‌నగర్ : రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏఎంసీ చైర్‌పర్సన్ దేశ్‌ముఖ్ రాధిక అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బూరుగడ్డ, లింగగిరిలలోని రైతు వేదికలలో రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, సింగారపు సైదులు, కుందూరు శ్రీనివాసరెడ్డి, సైదులు, నరసింహారావు, ఏఈఓలు అన్నపూర్ణ, త్రివేణి, ముస్తఫా, పర్వీన్, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

హుజూర్‌నగర్ : రైతు భరోసా విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని నాయకులు, రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, గుండు రామాంజీగౌడ్, చామకూరి రజిత, సందీప్, పరమేష్, నాగరాజు, పెండెం ముత్యాలు, శ్రీనివాసరెడ్డి, గుండు సైదులు, లక్ష్మారెడ్డి, కుక్కునూరు సైదులు, కొలిపాక కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

నడిగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం మోతె మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దంపతుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెలుగు వీరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ వెంకటరెడ్డి, బొడ్డు నర్సయ్య, ఇటికల సతీష్, చల్ల యల్లయ్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదికల్లో సంబరాలు

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా రైతులకు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించిన సందర్భంగా మంగళవారం నడిగూడెం, సిరిపురం రైతు వేదికల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరై సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, ఏఈఓలు పిచ్చయ్య, రేణుక, రైతులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నూకల సందీప్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సైదిరెడ్డి, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నాగయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, చిన సీతారాంరెడ్డి, ఆదిరెడ్డి, కృష్టారావు, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, రమాదేవి, వినోద్, రహిమొద్దీన్, అజయ్, ప్రవీణ్, నాగరాజు, వెంకట సైదులు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, వెంకటి, పాండయ్య, అఖిల్, శ్రీను, వీరబాబు, నరసయ్య, మధుకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కనకాచారి, మాధవరెడ్డి, సురేష్, సైదులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

హుజూర్‌నగర్ : రైతు భరోసా విడుదల పట్ల మేళ్లచెరువు మండల కేంద్రంలో మంగళవారం రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కాకునూరి భాస్కర్‌రెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, గోవిందరెడ్డి, రామచంద్రరావు, సుధాకర్‌నాయక్, గురవయ్య యాదవ్, సత్యనారాయణ, శంకర్‌రెడ్డి, పెండ్లి లచ్చయ్య, ముడెం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రంతో పాటు బేతవోలు, పాలె అన్నారం రైతువేదికల్లో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఏఓ శ్రీధర్, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

కోదాడ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా నగదు విడుదల పట్ల మంగళవారం కోదాడ మండలంలోని కాపుగల్లులో నిర్వహించిన రైతు సంబురాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ, సన్నధాన్యంకు రూ.500 బోనస్‌తో పాటు రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, కాసాని రామారావు, సింగారెడ్డి సుమన్‌రెడ్డి, సాధినేని అప్పారావు తదితరులు ఉన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్సుకు హాజరు

హుజూర్‌నగర్ : రైతు భరోసా సంబరాల్లో భాగంగా మఠంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్సుకు రైతులు, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల లోనే రూ.9వేల కోట్లను వానాకాలం సాగుకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవి, నాయకులు కిషోర్‌రెడ్డి, పున్నయ్య, వెంకటనర్సింహారెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.


చిలుకూరు : సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు


హుజూర్‌నగర్ : బూరుగడ్డలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఏఎంసీ చైర్‌పర్సన్, నాయకులు


మునగాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు